## సానుకూల పరిణామం!



ఒడిషా కియోంఘర్‌లో ఒక వ్యవసాయ కుటుంబానికి చెందిన 17 ఏళ్ళ చందన్ నాయక్ హల్లెర్ మాన్-స్ట్రెయిఫ్ సింద్రోంతో పుట్టాడు. పుర్రె, ముఖంలోని ఎముకలు మరియు ఇతర శరీర భాగాలలో అసాధారణలతో ప్రస్ఫుటించే ఇది జన్మతః వచ్చే ఒక అరుదైన స్థితి. అతని దూకుడు ప్రవర్తన తల్లిదండ్రులకు మరింత సమస్యాకరమయింది. తల్లిమీద పూర్తిగా ఆధారపడటంవలన, అతని బాల్యమంతా ఇంటి నాలుగు గోడల మధ్య గడిచింది. అతని పరిమిత కదలికలు అతని పరిమిత దృష్టివలన అని వారు తెలుసుకోలేకపోయారు. కొన్ని నెలలక్రితం అతని రెండు కళ్ళల్లో ఒక పారదర్శక పొర ఉండటాన్ని తండ్రి గమనించాడు. (క్రమేణా ఈ పొర మరింత ప్రస్ఫుటమయింది). వెంటనే బాబుని కియోంఝర్‌లోని ద్వితీయ శ్రేణి కేంద్రానికి తీసుకువెళ్ళగా, అక్కడ బాబుకి జన్మసిద్ధ శుక్లం ఉన్నదని నిర్ధారణ జరిగింది. కేసు క్లిష్టతను పరిగణించి, అతనిని భువనేశ్వర్ ప్రాంగణానికి పంపారు. అనేక సమస్యలను అధిగమిస్తూ, డా వివేక్ వార్కాడ్ నేతృత్వంలో, డా దేబస్మిత మాఝి సహాయంతో సమర్ధవంతమైన పీడియాట్రిక్ బృందం శుక్లానికి చికిత్స చేయగలిగింది. చందన్ తనకు తాను పరుగులు పెడుతూ, అన్ని విషయాలనూ అన్వేషించడం చూస్తుంటే హృదయాహ్లాదంగా ఉన్నది. ఈ సానుకూల పరిణామంతో అతని తండ్రి చాలా సంతోషంగా ఉన్నారనేది చెప్పనవసరంలేదు.

మా బాబు ధయావన్‌కు డా వీరేందర్ సచ్‌దేవా అందజేసిన చికిత్స చూసి మేము చకితులమయ్యాము. చికిత్సకంటే ముందే తన ఓదార్పు మాటలతో నయంచేసే ఇటువంటి సమర్ధత, దయ, కరుణగల డాక్టరును నేనెప్పుడూ చూడలేదు. ఆయన మాకు భద్రత, ధైర్యం కలుగజేసారు. మా బాబు పరిస్థితికోసం నేను సింగపూర్, నెదర్లాండ్స్ మరియు భారతదేశంలో ఇతర ప్రాంతాలకు వెళ్లాను. కానీ లాభం లేకపోయింది. ఎల్విపిఇఐ విశాఖపట్టణం ప్రాంగణంలోని ప్రతి ఒక్కరికీ మా ధన్యవాదాలు.




తల్లి మరియు డా సచ్‌దేవాతో కార్తికేయ

**సత్యదేవ్ బట్లంకి**

నెదర్లాండ్స్

కార్తికేయ రెండు కళ్ళకీ మెల్లకన్ను శస్త్రచికిత్స జరిగింది. ఇప్పుడు అతని రెండు కనుగుడ్లూ సరిగ్గా క్రమపరచబడ్డాయి.


మాకు మద్దతునివ్వండి




మీ విరాళం ప్రతి 100లో 95 పేదలకు సేవలనందించడానికి నేరుగా ఉపయోగించబడుతుంది.